# అనుబంధం

### అధ్యయనము 1

# నిర్గమకాండము యొక్క చారిత్రక వాస్తవికత

నిర్గమముకు సంబంధించిన సంఘటనలు నిజముగా జరిగాయని విమర్శకుల యొక్క అనుమానము. *Christianity Today* లోని వ్యాసంలో, పాత నిబంధనలో *ఎక్కువ శాతం* చారిత్రక ఆధారాన్ని అనుమానించు అనేకమైన "బైబిల్ minimalists"లను Kevin D. Miller పేర్కొన్నాడు. ఇది (ఈ విధమైన ఆలోచన) క్రొత్తది కాదని ఆయన చెప్పారు. "కేవలం యేసు పుట్టుకకు 450 యేండ్ల మునుపు యూదులు బబులోను చెర నుండి తిరిగి వచ్చిన తరువాతనే ధర్మశాస్త్రం సంపాదకీయం చేయబడిందని" చెప్పునట్లు 1800 చివర్లో, Julius Wellhausen అనువాడు liberal పండితులను నడిపించాడు.[1] William Albright మరియు అతని విద్యార్థులు పాత నిబంధన చరిత్రను నిర్ధారించడానికి పురావస్తు ఆవిష్కరణలను ఉపయోగించడం ద్వారా 1900 మధ్యకాలంలో పాత నిబంధన కథనాల చరిత్రను కొట్టిపారేసిన ధోరణిని తగ్గించారు. 1981లో John Bright ఈ విధంగా చెప్పారు, "ఇశ్రాయేలీయుల పితరులు [పూర్వికులు] ఐగుప్తులో బానిసలుగా ఉండి అద్భుతమైన విధంగా తప్పించుకున్నారు అని చెప్పుటలో నిజంగా అతి తక్కువ సందేహం ఉండవచ్చును. నేడు దానిని గూర్చి ఎవరూ ప్రశ్నించరు."[2] అయితే, "బైబిల్ minimalists" అప్పటినుండి కూడా దానిని ప్రశ్నించారు.

ఇశ్రాయేలీయులు ఐగుప్తులో ఉన్న విషయమును గూర్చి కొంతమంది అనుమానించి అస్సలు నిర్గమము అనేది లేదు అని చెప్తారు. పన్నెండు గోత్రాలన్నీ ఐగుప్తులో లేరు గానీ వారిలో కొన్ని మాత్రమే అక్కడ ఉండి నిర్గమములో పాల్గొన్నారని కొంతమంది సలహా ఇస్తారు. ఇశ్రాయేలీయుల గతంలో మోషే అను చారిత్రాత్మక వ్యక్తి ఒకడు ఉన్నాడు ఇతడు "యెహోవా" అని పిలువబడే దేవునితో ఏదో కలిగి ఉన్నాడని ఇంకొంతమంది నమ్మకం. అయితే, ఇశ్రాయేలీయుల మతం యొక్క వివరణలు, ఒకే దేవునిని ఆరాధించుట మరియు వాటి నైతిక ప్రమాణాలు, చాలా తరువాత వచ్చాయి అని వారి నమ్మకం. ఈ ధర్మశాస్త్రము యొక్క నియమాలు వాటిని ఆవిర్భవించిన ప్రవక్తలచే ప్రవేశపెట్టబడినప్పటికీ, వాటికి కారణం మోషే మరియు అతని దేవుడేయని వారు భావిస్తుంటారు ఎందుకనగా ప్రజల దృష్టిలో మోషే అధిక గౌరవం పొందినవాడు గనుక. మోషే తరువాత చాలా కాలానికి వేదాంత మరియు నైతిక నియమాలు ప్రవక్తల

ద్వారా వచ్చినప్పటికీ, వారి దృష్టిలో, మోషే గొప్ప ధర్మశాస్త్రమును ఇచ్చువాడిగా ఘనపరచబడెను.

ఈ అభిప్రాయాలకు ఆధారం ఏమిటి? (1) నిర్గమము యొక్క ప్రామాణికత్వమును తిరస్కరించు విమర్శకులకు, అది (నిర్గమము) జరిగిందని చెప్పుటకు వాక్య ఆధారాలు నిరూపించలేవు అని చెప్తుంటారు. బాహ్య ఆధారం బైబిల్ ప్రకటనకు మద్దతు ఇవ్వకపోతే లేఖనాలు చెప్పేవాటికి వారు ఎటువంటి ప్రాధాన్యం ఇవ్వరు. “hermeneutics of suspicion” అని పిలువబడే పద్ధతిని ఉపయోగించి ఇతర ఆధారం నిర్ధారించేవరకు బైబిల్ చెప్పేది ఏదైనా అనుమానమే అని చెప్తారు.

(2) ఐగుప్తులో తాత్కాలిక నివాసము మరియు నిర్గమము అను సంఘటనలకు మద్దతు నిచ్చుటకు బాహ్య ఆధారం ఏదియు లేదని ఈ విమర్శకులు వాదిస్తుంటారు. ఉదాహరణకు, మోషే పేరు గానీ లేదా నిర్గమము గూర్చి గానీ ప్రాచీన ఐగుప్తు ముద్రిత సమాచారములో ఎటువంటి ప్రస్తావన లేదు. ఒక మిలియన్ కంటే ఎక్కువ మంది బానిసలు తప్పించుకోవడమనేది అటువంటి పరిమాణము యొక్క విపత్తు అది నమోదు చేయవలసి ఉంటుంది అని అనుమానస్తులు ఆరోపిస్తారు.

(3) నిర్గమము యొక్క చారిత్రకతను అనుమానించువారు అద్భుతాలు - పది తెగుళ్లు, ఎర్ర సముద్రమును దాటడం, ఆకాశము నుండి మన్నా, బండ నుండి జలం - కథనమంతటినీ అనుమానించునట్లు చేస్తుంది. అద్భుతాలు జరుగుతాయని వారు నమ్మరు గనుక, అద్భుతాలను కలిగియున్న ఏ కథనము యొక్క చారిత్రకతనైనను వారు తిరస్కరిస్తారు.

నిర్గమకాండము నమోదు చేయబడిన సంఘటనలు నిజంగా జరిగాయని చెప్పుటకు మనకు ఎటువంటి కారణాలు ఉన్నాయి? (1) నిర్గమకాండము యొక్క సంఘటల చారిత్రకతను తిరస్కరించువారు ఉపయోగించు తార్కికంలో తప్పులు ఉన్నాయి. లేఖనాలు వాటంతటికవే సాక్ష్యంగా పరిగణించబడు విషయమును విస్మరించడం అతార్కికమైనది (illogical). అతి తక్కువ ప్రాచీన పత్రాలు ఉన్నాయని చెప్పవచ్చు గనుక అవి ఆధారాలుగా కొంతవరకు పరిగణలోకి తీసుకోవచ్చు. వాటి ఉనికికి అనుభావిక (శాస్త్రీయంగా పరిశీలించదగ్గ) ఆధారాలు ఉంటే తప్ప పాత నిబంధనలో ఉన్న ప్రజలు మరియు సంఘటనలను పరిగణలోకి తీసుకొనరు. అనేక విషయాల్లో బైబిల్ రికార్డులు ఖచ్చితంగా ఉన్నాయని రుజువు చేయబడెను గనుక బైబిల్ కథనము తప్పుగా చూపించకపోతే తప్ప బైబిల్ చెప్పేది నిజమని అంగీకరించడం మరింత సహేతుకంగా ఉంటుంది.

నిర్గమము గూర్చి ప్రత్యక్ష సాక్ష్యం లేకపోవుట చేత అది (నిర్గమము) జరుగలేదని రుజువు చేయలేదు. ఐగుప్తీయులు వారి బావితరాల వారి కొరకు అవమానకరమైన ఒక దేశమంతటి బానిసలు తప్పించుకొని పోవుటను వ్రాసియుండకపోవచ్చు.

అదనంగా, సంఘటనలలో అద్భుతములు ఉన్నవి గనుక అవి జరిగి ఉండకపోవచ్చని చెప్పడం అనేది వ్యతిరేక మానవాతీత భావన ద్వారా పనిని కొనసాగిచుటయే. దేవుడు సర్వశక్తివంతుడు మరియు మనుష్యుల విషయాల్లో జోక్యం చేసుకొనేవాడు అని చెప్పువారు ఎవరైనాసరే అలాటి ఆలోచనను తిరస్కరిస్తారు.

(2) సంఘటనలు జరిగినవని చెప్పుటకు రుజువు ఉంది. బైబిల్ అలాటి ఆధారమును అందిస్తుంది. ఇశ్రాయేలీయుల చరిత్రలో నిర్గమము అనేది అతి ప్రాముఖ్యమైన సంఘటనగా పాత నిబంధన గ్రంథము తెలియజేస్తుంది. మోషే మరియు నిర్గమము అనేవి చారిత్రాత్మక సంఘటనలుగా క్రొత్త నిబంధన గ్రంథము తెలియజేస్తుంది. క్రైస్తవులకు, ఆ విషయమును పరిష్కరిస్తుంది. బైబిలును నమ్మేవారు ఈ సంఘటనలు జరిగాయని నమ్ముతారు.

ఇశ్రాయేలు తానంతట తానుగా అలాటి నేపథ్యాన్ని కల్పించుకొని ఉండరు. బానిస ప్రజలుగా వారు మొదలు పెట్టిన జీవితమును గూర్చిన కథలో ప్రజలు వారి విశ్వాసము యొక్క కేంద్రముగా దేనిని కనుగొనాలనుకొంటున్నారు?[3]

(3) ఐగుప్తులో ఇశ్రాయేలీయుల తాత్కాలిక నివాసము మరియు ఐగుప్తు నుండి విమోచనను గూర్చిన చారిత్రాత్మక ఆధారాలు ఉన్నాయి. ఒక మూలం రుజువును ఇలా సంగ్రహంగా చెప్తుంది:

> ఐగుప్తులోని బానిస బ్రతుకును గూర్చి గానీ మరియు పారిపోవుటను గూర్చి గానీ ప్రత్యక్ష చారిత్రక రుజువులు లేనప్పటికీ, పరోక్ష ఆధారాలు బ్రహ్మాండంగా ఉన్నాయి. యోసేపు కథ నిశ్చయంగా ఐగుప్తు జీవన విధానమును, ఆచారములను, సాహిత్యమును (మరి ముఖ్యంగా ఈశాన్య డెల్టా ప్రాంతంలో), ఐగుప్తు రికార్డుల ద్వారా తెలిసిన అధికారిక శీర్షికలను, ఐగుప్తులో తాత్కాలిక నివాసమును గూర్చిన గొప్ప చారిత్రక విశ్వాసమును నిశ్చయముగా ప్రతిబింబిస్తుంది. పద్దెనిమిదవ రాజవంశములో Thebes సమీపంలోని నిర్మాణ ప్రాజెక్టులపై హెబ్రీ (semitic) ప్రజలు అధిక సంఖ్యలో రాష్ట్ర బానిసలుగా పనిచేసారు మరియు పంతొమ్మిదవ రాజవంశంలో ఈశాన్య డెల్టా వద్ద పనిచేసారు ఇప్పుడు తెలుస్తుంది. ఆ కాలంలోని అనేక ఇశ్రాయేలీయుల పేర్లు, ప్రత్యేకముగా మోషే కుటుంబస్థుల పేర్లు నిశ్చయముగా ఐగుప్తు పేర్ల మాదిరిగా ఉన్నాయి. ప్రాచీన ప్రపంచంలో ప్రజలు పెద్ద రాష్ట్రం నుండి పారిపోవడం అనేది కూడా సారుప్యత లేకుండా లేదు.[4]

James K. Hoffmeier, ఒక Egyptologist, తన అధ్యయనమునకు "The Evidence for the Authenticity of the Exodus Tradition" అని పేరు పెట్టాడు. సాక్ష్యాల వివరాలను అన్వేషించిన తరువాత, ఆది. 39 మొదలుకొని నిర్గమ. 15 వరకు చిత్రీకరించబడినది "ఐగుప్తు చరిత్ర నుండి తెలిసినదానికి అనుకూలంగా ఉంది."[5]

నిర్గమము యొక్క చారిత్రకత అంగీకరించబడాలి ఎందుకనగా దానికి వ్యతిరేక వాదనలు ఆమోదయోగ్యంగా లేవు మరియు దానికి ఆధారలు ఆకట్టుకునే విధంగా ఉన్నాయి.

---

సూచనలు

[1]Kevin D. Miller, "Did the Exodus Never Happen? How Two Egyptologists Are Countering Scholars Who Want to Turn the Old Testament into Myth," *Christianity Today* 42 (7 September 1998): 45. [2]Ibid., 46. ఈ వాక్యము John Bright, *A History of*

*Israel* (Philadelphia: Westminster Press, 1959), 110లో కూడా కనిపిస్తుంది. [3]Bright, 110. [4]William Sanford LaSor, David Allan Hubbard, and Frederic William Bush, *Old Testament Survey: The Message, Form, and Background of the Old Testament* (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1982), 125. [5]James K. Hoffmeier, *Israel in Egypt* (New York: Oxford University Press, 1996), 223.

## అధ్యయనము 2

# నిర్గమకాండము యొక్క మార్గము

### ఐగుప్తు బయటకు మార్గము


నిర్గమకాండము యొక్క మార్గమునకు సంబంధించి రెండు ప్రాముఖ్యమైన ప్రశ్నలు లేపబడెను. మొదటి ప్రశ్న ఇశ్రాయేలీయులు ఎలా ఐగుప్తును విడిచిపెట్టెను అనేదానిపై దృష్టియుంచును. ఫిలిష్తీయుల మార్గము ద్వారా వారు బయటకు వెళ్ల *లేదని* వాక్యము చెప్పుచున్నది (13:17). ఈ మార్గము వారిని సముద్రతీర రహదారి గుండా తీసికొనివెళ్లును, *వయా Maris* ("సముద్రము యొక్క మార్గము"). ఈ మార్గము గణనీయమైనకోటలచేత సంరక్షించబడుచుండెను, మరియు ఇశ్రాయేలీయులు యుద్ధమునకు సిద్ధముగా లేరు. బదులుగా, దేవుడు వారిని "చుట్టుదారియగు ఎఱ్ఱసముద్రపు అరణ్యమార్గమున నడిపించెను" (13:18). అందువలన, వారు "ఫిలిష్తీయుల మార్గము యొక్క" దక్షిణముగా వెళ్లు మార్గమును అనుసరించిరి మరియు వివిధ ప్రాంతములలో బసచేసిరి[1]:

1. బయలుదేరిన స్థలము, రామసేసు (12:37)
2. సుక్కోతు (12:37)
3. అరణ్యము దగ్గరనున్న, ఏతాము (13:20)
4. పీహహీరోతు, ఎఱ్ఱ సముద్రము నొద్ద, మిగ్దోలు మరియు బయల్సెఫోను దగ్గర (14:2)
5. ఎఱ్ఱసముద్రము ద్వారా (అధ్యాలు. 14; 15; 13:18; 15:4, 22 చూడుము)
6. షూరు అరణ్యము (15:22)
7. అరణ్యములోనికి మూడు దినముల ప్రయాణమైన, మారా (15:22, 23)
8. పండ్రెండు నీటి బుగ్గలు గల, ఏలీము (15:27)
9. ఏలీమునకు సీనాయికు మధ్య, సీను అరణ్యము (16:1)
10. మస్సా మరియు మెరీబా అను పేరుగల, రెఫీదీము (17:1, 7)
11. దేవుని పర్వతము నొద్ద, అరణ్యము (18:5)
12. రెఫీదీము నుండి, పర్వతము ఎదుట, సీనాయి అరణ్యము (19:1, 2).

జాబితాలో మొదటి నాలుగు స్పష్టముగా ఐగుప్తులో, ఎఱ్ఱ సముద్రమునకు పశ్చిమ ప్రాంతములో ఉన్నవి తప్ప, ఈ ప్రాంతములు ఎక్కడ ఉన్నవో ఎవరికి ఖచ్చితముగా తెలియదు. మిగిలినవి సముద్రమునకు తూర్పున ఉండెను. అలాగే,

కొన్ని పేర్లు ప్రత్యేక స్థలములను సూచించుటస్పష్టముగా నుండగా (ఉదాహరణకు, ఏలీము), మిగిలినవి పెద్ద ప్రదేశములను సూచించును (సీను అరణ్యము లాంటివి). దీనికి తోడు, ఇశ్రాయేలీయుల యొక్క పదజాలములో అక్కడ జరిగిన వాటి కారణముగా కొన్ని స్థలముల యొక్క పేర్లు మార్చబడెను (ఉదాహరణకు, మారా, మస్సా, మరియు మెరీబా; 15:23; 17:7). అయినప్పటికీ, మార్గమును గూర్చి అనిశ్చితి యుండెను; ఈ క్రింది చిత్రపటము సులువుగా అనేక వ్యాఖ్యాతలు మరియు చిత్రపట రూపకుల యొక్క అభిప్రాయల యొక్క ఏకాభిప్రాయమును సూచించును.

సీనాయి పర్వత ప్రాంతము కూడ సందేహమైనది. Nahum M. Sarna "సీనాయి ద్వీపకల్పము యొక్కవిస్తారముగా విభాగించబడిన ప్రాంతములు మరియు మోయాబు మరియు ఎదోములలో కూడ సీనాయి పర్వతమునకు పదమూడు విభిన్న ప్రాంతములు సూచించబడెను."[2] ఇశ్రాయేలీయులు సీనాయి ద్వీపకల్పము గుండా దక్షిణ మార్గము తీసికొనెనని చిత్రపటము సూచించును మరియు సంప్రదాయ Jebel Musa, లేక Gebel Musa ("మోషే యొక్క పర్వతమునకు" అరాబిక్), బహుశా ధర్మశాస్త్రము ఇవ్వబడిన స్థలము. Charles F. Pfeiffer మూడు పురాతన రహదారులు ఐగుప్తు మరియు ఆసియా భూమి వంతెనను అడ్డగించునట్లు సూచించినప్పటికీ, "నిర్గమకాండము ఇశ్రాయేలును బాగుగా ప్రయాణించు ఏ రహదారులపైనా తీసికొని వెళ్లలేదు."[3] అంతేకాకుండా, ఇశ్రాయేలు దక్షిణముగా తిరిగి మరియు అందువలన ఆ దేశము యొక్క దక్షిణ భాగములో, చివరికి సీనాయికి వచ్చెను.



నిర్గమమునకు ఉన్న సాధ్యమైన మార్గము

## ఎఱ్ఱసముద్రము ద్వారా మార్గము

మరియొక ప్రశ్న "ఇశ్రాయేలీయులు నిజముగా ఎఱ్ఱ సముద్రము గుండా వెళ్లారా, లేక ఎఱ్ఱ సముద్రము ఉత్తరమున ఎక్కడో చిత్తడి సరస్సులను వారు దాటిరా?" ఈ భాగములో, ప్రశ్న తలెత్తును, ఎందుకంటె హెబ్రీ పదములు יַם־סוּף (*Yam Sup*) "ఎఱ్ఱ సముద్రమును" అనేక తర్జుమాలలో, "గడ్డిజాతి మొక్కల (వెదురు) సముద్రము"గా అర్థమిచ్చునట్లు ఆలోచించెను. నిర్గమకాండ గ్రంథములో NJB "వెదురు యొక్క సముద్రము"గా కలిగియుండగా (13:18; 15:4, 22), ఇతర తర్జుమాలు దీనిని ఒక ఫుట్నోట్ లో సూచించెను (NRSV; NIV). *Yam* అనేది హెబ్రీ పదమైన "సముద్రము"నకు ఒక ఆంగ్ల రూపము; *sup* అనేది "గడ్డి" లేక "పొదలు" అని అర్థము చెప్పెను. పండితులు, గడ్డిజాతి మొక్కలు తాజా నీటిలో పెరుగును మరియు ఉప్పు నీటిలోకాదని, ఎఱ్ఱ సముద్రము వాక్యము మాటలాడునప్పుడు "గడ్డిజాతి మొక్కల యొక్క సముద్రము"గా సూచించబడదని కారణము చూపును.

ఈ దృశ్యము, వ్యాఖ్యాతలతో ప్రసిద్ధిగాంచిన,[4] అదే హెబ్రీ పదములు ఇతర సందర్భములలో ఎఱ్ఱ సముద్రమును సూచించెనని పండితుల[5]చే తిప్పికొట్టబడెను (నిర్గమ. 23:31; సంఖ్యా. 14:25; 21:4; 33:10; ద్వితీ. 1:40; 2:1; 1 రాజులు 9:26; యిర్మీ. 49:21).[6]

దేవుడు నీళ్లను విభజించి మరియు సముద్రము యొక్క ప్రధాన శరీరము గుండా దాటుటకు ఇశ్రాయేలీయులను అనుమతించుటను ఆ అద్భుతమును అనుమానించి నిరాకరించిన వారు, నిర్గమకాండమునకు అనుసంధానమైన ఇతర అద్భుతములన్నిటిని నిరాకరించునట్లు నిరాకరించెను. ఇతర సంశయవాదులు సముద్రమును దాటుట ఒక నిజమైన చారిత్రాత్మక సంఘటనగా నమ్ముటకు కారణమేదియులేనట్లు చూచిరి; వారు దీనిని ఒక పౌరాణిక సృష్టిగా చూచిరి, పురాతన తూర్పు దగ్గర ఇతర ప్రజల యొక్క పురాణాలకు సమానంగా, అయితే అది ఇశ్రాయేలు మతము యొక్క ప్రాముఖ్య ఉద్దేశముగా పనిచేసెను. Bernard F. Batto, "చారిత్రాత్మక సమాచారము నివేదించడంకన్నా వారి సంప్రదాయాల ప్రాముఖ్యత యొక్క రక్షణాత్మక సమాకాలీనుల గుర్తుగా నివేదించుటకు బైబిలు సంబంధ రచయితలు తక్కువ ఆసక్తి కలిగియుండిరి."[7] John J. Davis, దానికి సమాధానముగా, ఇశ్రాయేలును దేవునికి లోబడమని బతిమాలినప్పుడు ప్రవక్తలు వాస్తవ చారిత్రాత్మక సంఘటనలు సూచించెనని ఎత్తి చూపెను. అతడు, "ఇశ్రాయేలీయుల యొక్క వేదాంత విలువలు ప్రాముఖ్యము కాదనే చారిత్రాత్మక వాస్తవాలు అనే వాదన వాక్యము యొక్క సాదా భాష మరియు ప్రవచానాత్మక బోధ యొక్క తత్త్వం దివాళతో విభేదించును" అని చెప్పెను.[8]

ఆచరణాత్మక ఆధారములపై ఎఱ్ఱ సముద్రమును ఆద్భుత రీతిగా దాటుటను అడ్డుకున్నవారు (1) సముద్రము విభాగింపబడడం, (2) నీళ్లు నిలబడునట్లు చేయడం, (3) ఇశ్రాయేలీయులు సముద్రముపై దాటుట సాధ్యపడేలా చేయుట క్రొత్తగా బహిర్గతమాయెను, (4) పెద్ద సంఖ్యలోనున్న ఇశ్రాయేలీయులు (స్త్రీలు మరియు పిల్లలు 600,000 పురుషులు కలిపి) సముద్రమును ఒక రాత్రిలో దాటుటకు సరిపడ

సమయము కలిగియుండుటకు, మరియు (5) అప్పుడు అనుసరించుటకు ప్రయత్నించిన ఒక సైన్యమును నాశనము చేయుటను దేవుడు ఎలా చేయగలడని అర్థము చేసికొనుట కష్టమని కనుగొన్నారు. వారు మరింత సహజ వివరణను ఇష్టపడిరి. వారు ఒక చిత్తడి సరస్సు యొక్క నిస్సారమైన ప్రాంతం - బహుశా సముద్రమునకు ఒకపొడిగింపు[9] - ఇశ్రాయేలీయులు మరియొక వైపునకు దాటి వెళ్లుటకు ఒక చిన్న సముద్రపు పోటు అల ఒక బలమైన గాలితో కలిసెనని నమ్ముదురు. అల యొక్క పోటు మరియు గాలి యొక్క తాత్కాలిక విరమణ ఐగుప్తు సైన్యము అజాగ్రత్తను పట్టుకొనెనని, అందువలన సాపేక్షముగా కొందరు సముద్రములో నాశనమాయెనని వారు అంగీకరించుదురు.

అలాంటి ఒక వివరణతో సమస్య ఏమిటంటే నిర్గమకాండములో చెప్పబడినట్లుగా కథ యొక్క ప్రాముఖ్య విషయాలను అది ఖండించును. Davis “బైబిలు సంబంధ వాక్యము సముద్రపు పోటు మరియు అల యొక్క ప్రవాహం గూర్చి మాటలాడదని ఎత్తి చూపెను.”[10] Walter C. Kaiser, Jr., నీటి గోడ యొక్క కుడి మరియు ఎడమ (14:22, 29), “గాలి యొక్క సహజ అంశాలు కలుపుకొని యుంటుండగా, ఆ సంఘటన, ఒక అసాధారణమైన అంశమును (cf. ద్వితీ 4:32, 34) దానికి తోడుగా, పాత అంటువ్యాధులతో ఉన్నట్లు ఉండెను. అందువలన ఇది ఈ సంఘటనలో దేవుని సన్నిధిని బలముగా సూచించును.”[11]

దేవుడు ఏదో సహజాతీతమైనది చేసెనని మనము అర్థము చేసికొనినంత వరకు, ఈ అద్భుతము యొక్క పనితీరులో “సహజ విధాన” ఉపయోగమును పొరద్రోల వలసిన అవసరం లేదు. ఇశ్రాయేలు *Yam Sup,* ఎఱ్ఱ సముద్రముగా తెలియబడిన దానిని, ఫరో యొక్క సైనికులు సముద్రములో వారిని నీళ్లు హతమార్చినప్పుడు మునిగిపోవునట్లుగా ఒక అసాధారణ విధానములో దాటిరని కేవలం పాఠకుడు అంగీకరించాలనునది వాక్యము అవసరత.[12] ఈ సంఘటనలు దేవుడు ఇశ్రాయేలీయులను రక్షించుచున్నాడని స్పష్టము చేసెను.

---

సూచనలు

[1]ఇశ్రాయేలీయులు వారు సీనాయి మార్గములో బసచేసిన సంఖ్యలు పేర్లు మరియు ఇతర స్థలాలు తప్ప (సంఖ్యా. 33:10-14), సంఖ్యా. 33:1-15 లో అదే ప్రయాణము కనబడును. [2]Nahum M. Sarna, *Exploring Exodus: The Origins of Biblical Israel* (New York: Schocken Books, 1996), 108; citing M. Har-El, *The Sinai Journeys: The Route of the Exodus in the Light of the Historical Geography of the Sinai Peninsula* (Tel-Aviv: Am Oved, 1973). [3]Charles F. Pfeiffer, ed., *The Biblical World: A Dictionary of Biblical Archaeology* (Grand Rapids, Mich.: Baker Book House, 1966), 533. [4]Walter C. Kaiser, Jr., “Exodus,” in *The Expositor's Bible Commentary*, vol. 2, *Genesis-Numbers* (Grand Rapids, Mich.: Zondervan, 1990), 384, 389; R. Alan Cole, *Exodus: An Introduction and Commentary*, Tyndale Old Testament Commentaries (Downers Grove, Ill.: Inter-Varsity Press, 1973), 118-19. Durham దీనిని “sea of rushes” అని అనువదించాడు. (John I. Durham, *Exodus*, Word Biblical Commentary, vol. 3 [Waco,

Tex.: Word Books, 1987], 182, 185.) [5]Bernard F. Batto "గడ్డిజాతి మొక్కల సముద్రము" పరికల్పనకు వ్యతిరేకముగా వాదించెను. అయితే, సముద్రము గుండా ఇశ్రాయేలీయులవిడుదల కథ యొక్క లిఖితపూర్వక పరికల్పన మరియు చారిత్రాత్మకముకానిలక్షణము యొక్క చెల్లుబాటును ఊహించెను. (Bernard F. Batto, "The Reed Sea: *Requiescat in Pace*," *Journal of Biblical Literature* 102 [March 1983]: 27-35; Bernard F. Batto, "Red Sea or Reed Sea," *Biblical Archaeology Review* 10 [July-August 1984]: 56-63.) [6]Sarna "గడ్డిజాతి మొక్కల సముద్రము" అనే హోదా ఐగుప్తులో నున్న సరస్సులకు మరియుఈరోజు ఎఱ్ఱ సముద్రముగా తెలియబడిననీటి వనరులు రెండింటికి సమగ్రముగా అన్వయించబడినదని ముగించెను. అతడు "ఒక పండితుడు ఇశ్రాయేలీయులు దాటిన *yam sup* తొమ్మిది విభిన్న నీటి వనరుల కన్నా వివిధముగా గుర్తించబడెను అని సూచించెను" అని చెప్పుచు, నిర్గమ. 13-15 లో *am up* అనగా ఏ నీటి భూభాగము ఖచ్చితముగా తెలిసికొనుటకు ఇది కష్టముగా చేయునని అతడు జతచేసెను. (Sarna, 107-8; citing Har-El.) [7]Batto, "Red Sea or Reed Sea," 63. [8]John J. Davis, *Moses and the Gods of Egypt: Studies in Exodus*, 2d ed. (Grand Rapids, Mich.: Baker Book House, 1986), 182. [9]Cole ఈ"ఒక సున్నిత అడుగుతో, ప్రధాన అగాధముతో కలుపబడిన, గడ్డి ఉప్పుగల చిత్తడులు సాధ్యమును గూర్చి మాటలాడెను." (Cole, 121.) [10]Davis, 172.

[11]Kaiser, 389. [12]వాక్యము వారు ఎక్కడ సముద్రమును దాటెనోపేర్కొనలేదు. Davis నాలుగు దృశ్యములను పరిగణించిన తరువాత, బహుశా ఈదాటుట Bitter సరస్సులలో, వాస్తవ ఎఱ్ఱ సముద్రమునకు ఉత్తరముగా, ఎక్కడో జరిగియుండవచ్చును. అతడు అతని భావనను బైబిలు సంబంధ ఆధారమునకు ఈదృశ్యము మంచిగా సరిపడుననే నమ్మకముపై ఆధారపడెను మరియు గొప్ప Bitter సరస్సు దాటుట ఏవిధముగాను ఆసంఘటన యొక్క మానవాతీత లక్షనమును సన్నగిల్లుతున్నట్లు చేయదని సూచనగా పేర్కొనెను. అతడు, ఐగుప్తు సైన్యము మునుగుటకు, వారు దాటిన నీళ్లు గణనీయమైన లోతును ప్రదర్శించవలెను" అని ఉద్ఘాటించెను. (Davis, 176-80.)

# అధ్యయనము 3

# నిబంధన

“నిబంధన” అనే భావన నిర్గమకాండమును అర్థము చేసికొనుటకు ఒక మూలము, మరియు, వాస్తవానికి, పాత నిబంధన మొత్తము అర్థముచేసికొనుటకు. “నిబంధనకు” హెబ్రీ పదము בְּרִית (*b^e^rith*), పాతనిబంధనలో[1] 280 సార్లు కనబడును మరియు ఎల్లప్పుడు ఒక ఒప్పందము లేక ఒక ఒడంబడిక అని అర్థము.[2]

ఒక నిబంధన దేశములు లేక వ్యక్తులు, లేక దేవునికి మరియు మనుష్యులకు మధ్య, చేయబడవచ్చును. పాత నిబంధనలో నున్న నిబంధనలలో అబీమెలెకుతో అబ్రాహాము యొక్క నిబంధన (ఆది. 21:27, 32), దావీదుతో యోనాతాను యొక్క నిబంధన (1 సమూ. 18:3), అబ్నేరుతో దావీదు యొక్క నిబంధన (2 సమూ. 3:12, 13), రాజు యొక్క కుమారుని సంరక్షించిన వారితో యెహోయాదా యొక్క నిబంధన (2 రాజులు 11:4). నిబంధనల తయారీలో రాజకీయ పొత్తులు కూడ చేరియుండెను. ఇశ్రాయేలు గిబియోనీయులతో ఒక నిబంధన కలిగియుండెను (యెహో. 9:6-15); ఉత్తర ప్రాంత జాతులు దావీదుతో ఒక నిబంధన చేసికొనుట ద్వారా ప్రశ్నించకుండా లోబడుటకు సిద్ధపడెను (2 సమూ. 5:1-3); సొలొమోను తూరునకు రాజైన హీరాముతో ఒక నిబంధన చేసికొనెను (1 రాజులు 5:12); యూదా రాజైన ఆసా ఇశ్రాయేలు రాజైన బయెషాతో అతని నిబంధనను తప్పించమని అడుగుతు సిరియా రాజైన బెన్హదదుతో పొత్తు కోరెను (1 రాజులు 15:19); మరియు అహాబు సిరియా సైన్యమును ఓడించిన తరువాత బెన్హదదుతో అహాబు ఒక నిబంధన చేసికొనెను (1 రాజులు 20:34). ఇశ్రాయేలు ఇతర దేశములతో నిబంధనలు చేయుటకు వ్యతిరేకముగా హెచ్చరించబడెను (నిర్గమ. 23:32; 34:12-15; ద్వితీ. 7:2). వివాహాలు కూడ ఒక నిబంధన వలె భావించబడును, దానిలో భర్త మరియు భార్య కలిసియుండాలని ఒక ఒప్పందము చేరియుండును (సామె. 2:17; మలకీ 2:14).

మనుష్యునితో దేవుని వ్యవహారాలు యొక్క చరిత్ర , ఒక భావనలో, దేవుడు మానవులతో చేసిన నిబంధనల చరిత్ర. దేవుని యొక్క నిబంధనలన్ని దేవునిచేత ఇవ్వబడిన దీవెనలతో కూడి మానవాళిపై యుంచబడిన బాధ్యతలతో జతచేయబడియుండును.

## బైబిలులో నిబంధనల యొక్క నేపథ్యము

“నిబంధన” అనే పదము ఉపయోగించనప్పటికీ, దేవుని యొక్క మొట్టమొదటి నిబంధన ఆదాముతో జరిగెను. ఆదామునకు కొన్ని హక్కులు మరియు బాధ్యతలు

ఇవ్వబడెను (ఆది. 1:28, 29; 2:15-17). నోవహుతో దేవుని యొక్క నిబంధన (ఆది. 6:18; 9:9-17) బహుశా అందరికి అమలులో ఉండవచ్చును కాని పాత నిబంధన కాలమంతటిలో అబ్రాహాము యొక్క సంతతివారు తప్ప. దేవుడు అబ్రాహాముతో, బైబిలు సంబంధ చరిత్రకు రూపుతెచ్చిన వాగ్దానములు గల, ఒక ప్రత్యేక నిబంధన చేసెను (ఆది. 15:18; 17:2-8; నిర్గమ. 2:24). దేవుడు అప్పుడు ఇశ్రాయేలు ప్రజలతో ఒక నిబంధన చేసెను, మిగిలిన పాత నిబంధన కాలమంతటిలో ఆ నిబంధన దేవుని యొక్క వ్యవహారాలను పరిపాలించెను. దేవుడు ఆ తరువాత రాజైన దావీదుతో ఒక నిబంధన చేసెను (2 సమూ. 7:12, 13; 23:5), మెస్సీయలో చివరికి పరిపూర్ణము చేయబడిన ఒక వాగ్దానము కలిగియుండెను. అయితే, దావీదు నిబంధన, అది అబ్రాహామునకు దేవుని యొక్క వాగ్దానములు పరిపూర్ణతకు సహాయపడుచుండగా, మోషే నిబంధన షరతులను మార్చలేదు. చివరిగా, యిర్మీయా ద్వారా దేవుడు వాగ్దానము చేసినట్లుగా (యిర్మీ. 31:31-34), మెస్సీయ, క్రీస్తు వచ్చినప్పుడు, ఆయన తన ప్రజలతో ఒక క్రొత్త నిబంధన చేసెను (మత్త. 26:28; హెబ్రీ. 8:8-13).[4]

## చరిత్రలో నిబంధనలు

ఇశ్రాయేలునకు నిబంధనలు ప్రత్యేకమైనది కావు; పురాతన తూర్పు దగ్గర అంతయు అవి సాధారణము. సాధారణంగా, ప్రజలు లేక దేశములు మధ్య రెండు రకాల నిబంధన - పొత్తులు చేయవచ్చును. మొదటపొత్తులు సమకాలీనులు మధ్య చేర్చబడెను. ఈ ఒప్పందములు తరచుగా బహుమతుల మార్పిడి లేక రాజ గృహముల మధ్యపొత్తు భాగస్వామ్యమునకు ఒక వివాహము ఏర్పాటుచేయబడుట కలిగియుండును. బహుశా, సొలొమోను యొక్క వ్యవహారాలు ఐగుప్తు మరియు తూరుతో అలాంటి పొత్తులు కలిగియుండవచ్చును.

మరియొక రకమైన నిబంధన - పొత్తు, ప్రభువు - సామంత నిబంధనగా తెలియబడినది, అది ఒక గొప్ప శక్తి లేక రాజుకు మరియు సామంత రాజు లాంటి, ఒక బలహీన శక్తికి మధ్య ఉండును. హిత్తీయుల దేశము నుండి ఉదాహరణలు (ఆధునిక టర్కీలో ఉన్న ఒక పురాతన రాజ్యము) ఆ సమయములో తూర్పు దగ్గర అంతయు అలాంటి పొత్తులు క్లిష్టముగా భావించబడెను. ఆ పొత్తులు ఈ క్రింది భాగములను కలిగియుండెను:

1. పొత్తు యొక్క రచయిత పేరు ఉపోద్ఘాత ప్రకటన.
2. చారిత్రాత్మక నాంది పొత్తుల యొక్క సంతకముల ముందుగా బృందముల మధ్య సంబంధములను ఏర్పరచబడెను.
3. భాగస్తుల యొక్క పరస్పర బాధ్యతలను వివరించు నిబంధనలు.
4. పొత్తు పత్రము వర్ణిస్తూ ఒక పత్ర నిబంధన మరియు సామంతుడు దానిని క్రమ విరామాల వద్ద చదువుట కొరకు ఏర్పాటు చేయడం.
5. పొత్తుకు సాక్ష్యమిస్తూ ప్రభువుల యొక్క ఒక జాబితా.

6. శాపములు మరియు దీవెనలు, వ్యాధి, మరణము, బహిష్కరణ, మొదలగు వాటితో సామంతుని భయపెట్టుట, ఒకవేళ అతడు పొత్తును తప్పిన, గాని ఒకవేళ అతడు నమ్మకముగా ఉంటె శ్రేయస్సు మరియు దీవెన అతనికి వాగ్దానము చేయుట.[5]

## మోషే నిబంధన

పురాతన హిత్తీయ ప్రభువు - సామంత నిబంధనల నిర్మాణమునకు మరియు దేవునికి ఇశ్రాయేలీయులకు మధ్య చేయబడిన నిబంధన నిర్మాణమునకు సారూప్యతలు ఉండెను. (1) నిర్గమ. 19లో ఉపోద్ఘాత ప్రకటనకు సమానముగా, దేవుడు తన్నుతాను గుర్తించుకొనుట ప్రారంభించెను. (2) అప్పుడు ఆయన ఇశ్రాయేలునకు ఏమి చేసెనో - ఒక "చారిత్రాత్మక నాంది"కి సమానముగా మాటలాడెను. (3) తరువాత, ఆయన నిబంధనలు ఇచ్చెను: ఆయన, "నేను చెప్పినదంతయు నీవు చేయవలెను" అని చెప్పెను. పాత నిబంధనలో ఇతర స్థలములలో దానికి సమానమైనవి కనుగొనబడును (4) పత్ర నిబంధన మరియు (6) నిబంధనకు లోబడుట లేక లోబడకపోవుటకు సంబంధించి శాపములు మరియు దీవెనలు. అయితే, ఇక్కడ కాని పాత నిబంధనలో ఎక్కడా గాని దానికి సమానమైనది కనుగొనబడలేదు (5) పొత్తునకు సాక్ష్యము చెప్పుచున్న ప్రభువుల యొక్క ఒక జాబితా.[6] ఎందుకు? ఎందుకనగా, స్పష్టముగా, ఇశ్రాయేలీయులు కేవలం ఒకే దేవునిని నమ్మెను; అందువలన వారు ఒక పొత్తు "దేవుళ్లు" (బహువచనము) చేత సాక్ష్యము చెప్పబడు బృందముతో ఒక పొత్తు అనే ఆలోచనను అంగీకరించరు.

నిర్గమ. 19లో కనుగొనిన నిబంధన చాలా ప్రాముఖ్యము. మిగిలిన పాత నిబంధన అంతయు ఈ ఒప్పందము యొక్క ఆధారముపై అర్థము చేసికొనబడవలెను. మోషే శకమంతటిలో ఈ నిబంధన దేవునితో ఇశ్రాయేలు యొక్క సంబంధమును పరిపాలించెను. ఉదాహరణకు, B.C., ఆరవ శతాబ్దములో, యిర్మీయా, యెరూషలేము ఎందుకు నాశనము చేయబడ వలెను అని అడిగెను. ఈ ప్రశ్నకు సమాధానం "వీరు తమ దేవుడైన యెహోవా నిబంధన నిరాకరించినందున" (యిర్మీ. 22:9). ఇంకా, దేవుడు ఇశ్రాయేలుతో ఒక క్రొత్త నిబంధన చేయును అని యిర్మీయా ప్రవచించి నప్పుడు, అతడు "అది ఐగుప్తులోనుండి వారిని రప్పించుటకై నేను వారిని చెయ్యి పట్టుకొనిన దినమున, వారి పితరులతో నేను చేసిన నిబంధనవంటిది కాదు"; అని చెప్పెను (యిర్మీ. 31:32). యిర్మీయా అవగాహన ప్రకారం, సీనాయి వద్ద చేయబడిన నిబంధన దేవుడు "క్రొత్త నిబంధన" ఇచ్చే వరకు అమలులో ఉండును.

పాత నిబంధన యొక్క తరువాతి భాగములు ఇశ్రాయేలు దేవునితో ఒక క్రొత్త నిబంధన చేసినట్లు తెలుస్తుంది (యెహో. 24:25; ఎజ్రా 10:3; నెహెమ్యా 9:38). అయితే, ఒకవేళ పాఠకుడు ప్రతి ప్రకరణను పరీక్షిస్తే, అతడు ఆ వచనము మోషే నిబంధన నుండి ఒక విభిన్న నిబంధన కాదని చూచును. కొన్నిసార్లు నిబంధన యొక్క భాగము అదే మొత్తము నిబంధనగా చెప్పబడును. "ఆజ్ఞలు" నిబంధనలో భాగమైనప్పటికీ, "నిబంధన" అనే పదముతో పర్యాయపదముగా నుండును.

దానికితోడు, కొన్నిసార్లు ప్రజలు దేవునితో “ఒక నిబంధన చేయు” అని చెప్పినప్పుడు, నిజానికి, వారు వారి నిబంధన ప్రమాణాలను నూతనపరచడం లేక ఆ నిబంధనకు స్వచ్ఛందముగా లోబడడం కాని జరుగదు. అది ఏమనగా, వారు నిర్గమ. 19లో ఇశ్రాయేలు తీసికొనిన అదే రకమైన ప్రమాణము చేస్తూ ఒక సహవాసముగా మారును.

పాత నిబంధన చరిత్ర దానిని ప్రదర్శించును. ఇశ్రాయేలీయులు దేవునికి విధేయత చూపుట ద్వారా నిబంధన అమలు చేసినంత కాలము, ఆయన వారిని ఆశీర్వదించెను. వారు అవిధేయత చూపినప్పుడు (ఏదైతే చాలా తరచుగా జరిగెను) దేవుడు వారిని శిక్షించెను. పాత నిబంధన కవులు ఇశ్రాయేలుతో అలాంటి ఒక నిబంధన చేయుటకు దిగజారిన దేవునికృప కొరకు దేవుని స్తుతించెను, లేక దానిని పాటించుటకు ఇశ్రాయేలు యొక్క విఫలతను వారు విలపించిరి. ఇశ్రాయేలును నిబంధన పాటించాలని బతిమాలుట లేక వారు దానిని పాటించనందుకు విధిగా బెదిరించుట గాని ప్రవక్తలు చేయలేదు.

## క్రొత్త నిబంధన

క్రొత్త నిబంధన, పాత నిబంధన వలె, మనుష్యులు చేసిన వాటిపై కాదుగాని - దేవుని గొప్ప క్రియలపై ఆధారపడియున్నది. అది మనుష్యులతో కాదుగాని, దేవునితో ఉద్భవించును. నిబంధనను అంగీకరించుటకు లేక తిరస్కరించుటకు మానవులకు హక్కు ఉన్నది, కాని దాని నిబంధనలు లేక షరతులు మార్చుటకు కాదు. క్రొత్త నిబంధన, పాత నిబంధన వలె, దీవెనలు మరియు శాపములు కలిగియుండును. దానిని గైకొనుటలో విఫలమైన వారు శిక్షింపబడుదురు. క్రొత్త నిబంధన యొక్క బాధ్యతలకు కట్టుబడి జీవించినవారు దీవించబడుదురు. ఒక క్రొత్త నిబంధన క్రింద మనము దేవుని యొక్క పిల్లలుగా యుండగలము (2 కొరింథీ. 3:6), మరియు యేసు తానే ఈ క్రొత్త నిబంధనకు మధ్యవర్తి (హెబ్రీ. 12:24).

---

సూచనలు

[1]David T. Lusk, *God of the Covenant* (N.p.: By the author, 1994), 4. [2]కొన్ని ఆధారాలు ఒక నిబంధనలో ఉన్న ఒప్పదము “ఒక సాధారణ ఒప్పందము”గా పేర్కొనును. Gary A. Herion “నిబంధన”ను “ఒక రకమైన ప్రామాణము చేత జతచేయు, ఇద్దరు లేక ఎక్కువ బృందముల మధ్య ఒక గంభీరమైన ఒప్పందము” అని నిర్వచించెను. (Gary A. Herion, “Covenant,” in *Eerdmans Dictionary of the Bible*, ed. David Noel Freedman [Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 2000], 288.) [3]దేవునికి మానవునికి మధ్యనున్న కొన్ని నిబంధనలు, అబ్రాహాము మరియు దావీదు నిబంధనలు వంటివి, అవి షరతులు లేని నిబంధనలుగా చెప్పబడును, ఎందుకనగా వాటికి మనుష్యుని యొక్క విధేయత అవసరం లేదు. అయితే, అబ్రాహామునకు దేవుని యొక్క వాగ్దానములు ఒక క్రియాత్మక విశ్వాసము ద్వారాఅంగీకరించబడును, మరియుదావీదు యొక్క వారసులుఇశ్రాయేలు భూ సంబంధమైన సింహాసనముపై పరిపాలించునను వాగ్దానము ఖచ్చితముగా షరతులతో కూడినది. అందువలన, మనుష్యులతో దేవుని నిబంధనలన్నియు, ఏదోఒక భావనలో,

షరతులతో కూడినట్లు, అవి కనబడును. [4]ప్రస్తావించబడిన ఇతర నిబంధనలు, ప్రత్యేకముగా యాజకత్వమును గూర్చి ఫీనెహాసుతో చేసినది (సంఖ్యా. 25:11-13). ఆ సందర్భములో, "నిబంధన" అనే పదము నిబంధన యొక్క ఒక భాగమునకు ఉపయోగించినట్లు కనబడును - ఆ నిబంధనలో నున్న వాగ్దానములు కలిగియుండును - కొన్ని ఇతర స్థలాలలో "నిబంధన" అనే పదము నిబంధనలో కనుగొనబడిన, ఆజ్ఞలు,లేక అవసరతలుమాత్రమే సూచించునట్లుగా కనబడును. [5]Gordon Wenham, "Covenants and Near Eastern Treaties," in *Eerdman's Handbook to the Bible*, ed. David Alexander and Pat Alexander (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1973), 198-99. [6]అయినా, కొన్నిసందర్భములలో, ఇతర సాక్ష్యములు దీనిని సూచించును (యెహో. 24:22, 27 చూడుము).

# అధ్యయనము 4

# మోషే ధర్మశాస్త్రము

పాత నిబంధనలో, "ధర్మశాస్త్రము" అనే వ్యక్తీకరణ, ఆ పదము మరింత మార్పు చేయబడితే తప్ప, సీనాయి పర్వతము యొద్ద మోషే ద్వారా ఇశ్రాయేలునకు దేవునిచేత ఇవ్వబడిన విధులను అలాగే అరణ్యములో తిరుగుచున్నప్పుడు ఇవ్వబడిన వాటిని సూచించును. ప్రవక్తలు ఇశ్రాయేలును ధర్మశాస్త్రమును పాటించుటకు బుద్ధిచెప్పి లేక వారు ధర్మశాస్త్రమును హద్దు మీరినందువలన బెదిరించినప్పుడు, వారు నిర్గమకాండము నుండి ద్వితీయోపదేశకాండము వరకు ఉన్న భాగమైన మోషే యొక్క ధర్మశాస్త్రమును సూచించిరి. మిగిలిన పాత నిబంధన, మొదటి అయిదు పుస్తకముల మించి, ధర్మశాస్త్రమునకు జత చేయబడలేదు, అయిన, అది ధర్మశాస్త్రము ఎలా పాటించబడెను లేక హద్దుమీరెను అనేదానిని అది వర్ణించును.

పండితులు నేడు "నైతిక నియమము" మరియు "ఆచార చట్టము" గురించి మాట్లాడతారు. కొందరు "నైతిక చట్టము" అమలులో యుండగా, "కర్మ చట్టము" గతించిపోయెనని సూచిస్తారు. చట్టము దానికదే అలాంటి వ్యత్యాసము చేసికొనలేదు. పది ఆజ్ఞలు కూడ కర్మకు లేక ఆరాధనకు సంబంధించినవి (మొదటి నాలుగు) మరియు నైతికతకు సంబంధించినవాటిని (చివరి ఆరు) కలిగియుండెను. అనేక పాత నిబంధన ప్రకరణలలో, వాటిమధ్య ఏ వ్యత్యాసము లేదని సూచిస్తు, ఈ రెండు రకములు కలిసిపోయెను. క్రొత్త నిబంధనలో, "ఆజ్ఞలు" (నైతిక చట్టము) మరియు "శాసనాలు" (కర్మ చట్టము) మధ్య వ్యత్యాసము యొక్క ప్రశ్నను పౌలు "ధర్మశాస్త్ర విధులు శాసనములలో కలిగియుండెను" అని మాట్లాడుతు సరిచేసెను (ఎఫెసీ. 2:15).

నిర్గమకాండము నుండి ద్వితీయోపదేశకాండము వరకు నమోదు చేయబడిన ధర్మశాస్త్రము దేవుని ప్రజల లాభము కొరకు ఇవ్వబడెను. ధర్మశాస్త్రము యొక్క వివిధ లక్షణములు అనేక విధములుగా ఒక మంచి ధర్మశాస్త్రములో తయారుచేయబడెను.

### దాని సమగ్ర లక్షణము

మోషే యొక్క ధర్మశాస్త్రము, జీవితము యొక్క ప్రతి విషయముతో వ్యవహరిస్తూ, సమగ్రమైనది. అది ఇశ్రాయేలు యొక్క మతపరమైన మరియు నైతిక సంకేతమును అందించెను. ఈ క్రింది అంశాలపై అది అనేక నిబంధనలు కూడ కలిగియుండును:[1]

1. కుటుంబము (నిర్గమ. 20:12; 21:15, 17; ద్వితీ. 21:15-21; 22:13-30;

24:1-4)

2. వ్యవసాయము (నిర్గమ. 23:10, 11; లేవీయ. 19:9, 10)
3. ఆర్థికశాస్త్రము, వ్యాపారము, మరియు కార్మికులు (నిర్గమ. 21:2-11; లేవీయ. 19:13, 35, 36; ద్వితీ. 23:19, 20; 24:10-15)
4. బీదలను సంరక్షించుట (లేవీయ.19:9, 10; ద్వితీ. 23:24, 25; 24:19-22)
5. ఆరోగ్యము మరియు పరిశుభ్రత (ద్వితీ. 23:12, 13; 24:8)
6. న్యాయ వ్యవస్థ (నిర్గమ. 20:16; 23:1-3; లేవీయ. 19:15)
7. పన్నులు ( సంఖ్యా. 18)
8. యుద్ధము యొక్క ప్రవర్తన (ద్వితీ. 20)
9. వాగ్దాన దేశములో నివసిస్తున్న ప్రజలతో సంబంధములు (నిర్గమ 23:23-33)
10. విద్య (ద్వితీ. 6:6-9)
11. పొరుగువారి మధ్య సంబంధములు (నిర్గమ. 22:5, 6).

జీవితము యొక్క ప్రతి విషయము దాని నిబంధనలచే తాకబడును. ఇశ్రాయేలీయులు వారి జీవితము యొక్క ప్రతి భాగమును ఒక మతపరమైన లేక ఆత్మీయ పరిమాణములో కలిగియున్నట్లుగా చూచిరి.

ధర్మశాస్త్రము, ఆరు వందల ఆజ్ఞల కన్నా ఎక్కువగా కలిగియుండి, ఈ అన్ని అంశాలతో వ్యవహరించును.[2] అయితే, అనేకమైన విధులు కూడ ఇశ్రాయేలీయులు ఎదుర్కొను ప్రతి సాధ్యమైన పరిస్థితిని కలిగియుండ లేకపోయెను. అందువలన, ధర్మశాస్త్రము "మాదిరి"[3]: అది ఒక నమూనా - ఒకరూపము లేక ఉదాహరణ కలిగియుండి - వ్యక్తిగత చట్టముల చేత ఖచ్చితముగా కప్పబడియుండని పరిస్థితులకు అన్వయించుట కొరకు యుండెను.

## దాని ఆశీర్వాదము యొక్క వాగ్దానములు మరియు

## శాపముల యొక్క బెదిరింపులు

ప్రజలు దానిలో ఉన్న నిబంధనలను అనుసరించుట లేక అనుసరించకపోవుట ఆధారంగా, ధర్మశాస్త్రము దీవెనల యొక్క వాగ్దానముల చేత మరియు శాపముల యొక్క బెదిరింపుల చేత వర్ణించబడినది. దేవుడు ఇశ్రాయేలుతో చేసిన మొదటి నిబంధనలో షరతులతో కూడిన దీవెనలు పేర్కొనబడెను (నిర్గమ. 19:5). ధర్మశాస్త్రమంతయు అదనపు వాగ్దానములు, అనేక బెదిరింపులతో కలిపి మరియు అవిధేయతకు శిక్ష యొక్క ఉదాహరణలతో వ్యాపించి యుండెను.

లేవీకాండము 26 మరియు ద్వితీయోపదేశకాండము 27, 28లో రెండు శ్రేణుల దీవెనలు మరియు శాపములు కనబడును. ఒకవేళ వారు లోబడితే వారు ఆశీర్వదించబడుదురు, ఒకవేళ వారు లోబడకపోతే జీవితము యొక్క అదే

ప్రదేశములలో దేవుడు వారిని శపించును (ద్వితీ. 28:5-13 ను 28:17-26తో పోల్చుము). ఈ ధర్మశాస్త్రము యొక్క వాగ్దానములు మరియు బెదిరింపులు క్రొత్త నిబంధనలో ఇవ్వబడిన వాటి నుండి మూడు విధానాలలో భిన్నము:

*అవి వ్యక్తిగతము కన్నా దేశీయము.* ధర్మశాస్త్రము ఇశ్రాయేలునకు ఒక మొత్తముగా చెప్పబడెను, దీవెనలు ధర్మశాస్త్రమునకు దేశము యొక్క విధేయతపై ఆధారపడును, మరియు దేవుడు ప్రజల యొక్క సమిష్టి పాపాలను బట్టి దేశమును శిక్షించెను (2 రాజులు 17 చూడుము).[4] అందువలన, శిక్ష వచ్చినప్పుడు, అమాయక ప్రజలు నేరముతో బాధపడిరి.

*అవి ఆత్మీయము కన్నా భౌతికమైనవి.* ఆత్మీయ ఆశీర్వాదములు దేవునికి లోబడిన వారికీ పాత నిబంధన కాలములో అందుబాటులో ఉండెను, గాని నిబంధన యొక్క వాగ్దానములు శారీరక దీవెనలపై కేంద్రీకరించబడెను: సంపన్నత, శత్రువులపై విజయము, మరియు దేశమును ఆక్రమించుకొనడం. అవిధేయతకు శిక్ష కరువు, అంటువ్యాధి, లేక మరణము కూడ చేరియుండవచ్చును. దేవుడు సమర్పణ వ్యవస్థను దేశము యొక్కయు అలాగే వ్యక్తుల యొక్క పాపములతో వ్యవహరించునట్లు రూపొందించెను, కాని నిబంధన దీవెనలు ప్రథమికంగా శారీరకమైనవి.

*అవి శాశ్వతముకన్నా తాత్కాలికమైనవి.* ధర్మశాస్త్రము యొక్క వాగ్దానములు మరియు బెదిరింపులు ఈ లోకములో వాటి పరిపూర్ణత కలిగియుండెను. పాత నిబంధన యుగములో[5], నిత్య బహుమానములు యొక్క ఏదో విషయము మరియు వ్యక్తుల కొరకు శిక్ష ఉంటుండగా, ధర్మశాస్త్రము అలాంటి వాగ్దానములను స్పష్టముగా చేయలేదు. ఇది నిత్యజీవపు వాగ్దానము చేసిన క్రొత్త నిబందనకు భిన్నంగా ఉంటుంది.

## ధర్మశాస్త్రము యొక్క ఇతర లక్షణములు

ధర్మశాస్త్రము దీవెనల యొక్క వాగ్దానములు మరియు శాపము యొక్క బెదిరింపులతో, సమగ్రమైనదే కాదుగాని, అలాగే ఇతర ప్రాముఖ్య లక్షణములు కలిగియుండెను.

*ఇది విధేయత కొరకు కారణాలతో, దేవుని యొక్క మహాత్కార్యాలపై ఆధారపడెను.* ఇశ్రాయేలీయులు లోబడుటకు ఆతృతగా యుండవలెను ఎందుకనగా దేవుడైన యెహోవా స్వయంగా - వారిని ప్రేమగా ఐగుప్తు నుండి బయటకు తెచ్చి - వారికి ధర్మశాస్త్రము ఇచ్చెను. దేవుడు ధర్మశాస్త్రమును ప్రత్యేక కారణముల కొరకు పాటించమని బతిమాలెను (నిర్గమ. 22:21; 23:9).

*దానికి నీతిగల ప్రవర్తన అవసరము.* ఉదాహరణకు, ఇది హత్య, వ్యభిచారం, దొంగిలించడం మరియు అబద్ధమును నిషేధించింది. అది తల్లితండ్రులకు విధేయతను ప్రోత్సహించెను మరియు కుటుంబ స్థిరత్వమును అభివృద్ధిచేస్తు, విడాకులను నిరుత్సాహపరచింది.

*ఆలోచనలను మరియు వైఖరులను అది పరిపాలించును.* దొంగతనము మరియు హత్య వంటి క్రియలు పొరపాటుగా ప్రకటించబడెను, గాని ప్రజలు ఒక పొరుగువానికి వ్యతిరేకముగా ఒక పగ లేక ద్వేషము ఉంచుకొనకూడదని కూడ బోధించబడెను

(లేవీయ. 19:17, 18).

*అది ఆస్తి కంటె జీవితమునకు ఎక్కువ విలువనిచ్చును.* మానవ జీవితం ప్రశస్తమైనదిగా పరిగణించబడును.

*వ్యక్తిగత ప్రతీకారమును అది నిషేధించును* (లేవీయ. 19:18). భిన్నముగా, అది ఒక వ్యక్తి తన శత్రువులను సరిగా చూచుట అవసరమనును (నిర్గమ. 23:4, 5).

*అది సంరక్షించుకోలేనివారిని కాపాడును.* పరదేశులకు, విధవరాండ్రులకు, అనాధలకు, పేదవారికి, బానిసలకు కూడా ధర్మశాస్త్రాన్ని అనుగ్రహించాడు. దేవుడు తనకుతానే దురదృష్టవంతులను కాపాడే నియమములను అమలు చేయుదునని చెప్పెను (నిర్గమ. 22:21-24).

*దానికి నిష్పక్షపాతం అవసరము.* ధర్మశాస్త్రము శిక్ష నేరమునకు సరిపడవలెనని ఆదేశించెను ("కన్నుకు కన్ను"; నిర్గమ. 21:24). ఒకరు హానికరముగా మరియొకని ప్రాణమును తీసికొంటే అతనికి అతను సరియైన అధికారముల చేత చంపబడును. న్యాయస్థాన కేసులలో, ప్రతి ఫలితము న్యాయము లేక సరియైనదిగా ఉండవలెను. చట్టము ప్రతిఒక్కరికి సమానముగా అన్వయించబడును. ప్రాచీన తూర్పు సమీపమున నివసించు ప్రజలలో తీర్పులు ప్రకటించటలో మరియు జరమానా నిశ్చయించుటలో ప్రజల వర్గాలను బట్టి విభేదించేవారు, అయితే మోషే ధర్మశాస్త్రములో అలా జరగదు. ఇశ్రాయేలీయులు అందరు - అల్పుల నుండి గొప్పవారి వరకు - దాని నియమాలకు లోబడవలెను.

*ముగింపు.* ధర్మశాస్త్రము ఉత్తమమైనది మరియు నీతిగలది (రోమా. 7:12); అయితే, అది పాపములను తీసివేయుట కొరకు రూపొందించబడ లేదు (హెబ్రీ. 8:7; 10:4). దాని నీతియుక్తమైన డిమాండ్ ను బట్టి, ప్రజలను పాపులుగా ప్రకటించెను గాని పాపము నుండి వారిని రక్షించుటకు అవసరమైన బలిని అది అందించలేదు. ధర్మశాస్త్రము సిలువను ముందస్తుగా గ్రహించెను.

---

సూచనలు

[1]సూచించబడిన ప్రకరణలు ఉదాహరణలు మరియు ఏ అంశముపై పాత నిబంధన యొక్కమొదటి ఐదు గ్రంథములలో ఉన్నదంతయు సూచించుట కొరకు ఉద్దేశించినది కాదు. [2]Gordon D. Fee and Douglas Stuart, *How to Read the Bible for All Its Worth*, 3d ed. (Grand Rapids, Mich.: Zondervan, 2003), 164. [3]Ibid., 172. [4]ప్రతిఒక్కరు వారి స్వంత పాపముల కొరకు బాధ్యత వహించును (ద్వితీ. 24:16; యిర్మీ. 31:29, 30; యెహె. 18:20 చూడుము). [5]మరణము తరువాత జీవితములో ఇశ్రాయేలు ప్రజలకు కొద్దిగా నమ్మకము లేకపోతే అది ఆశ్చర్యముగానుండును, ఎందుకంటె ఇతర ప్రజలు - మరిముఖ్యముగా ఐగుప్తీయులు - వారికొరకు జీవించుచుండెను. పాతనిబంధనలో కొన్నిచోట్లలో మరణము తర్వాత జీవితంలో నమ్మకము మరియు జ్ఞానము యొక్క ఆధారము కనుగొనబడెను (1 సమూ. 28:3-19; 2 సమూ. 12:20-23; యోబు 19:25, 26; యెష. 26:19; దాని. 12:2 చూడుము). యేసు కాలములో అనేక యూదులు పునరుత్థానములో నమ్ముకముంచిన వాస్తవము పాతనిబంధన ఆ ఆలోచనకు సూచనప్రాయంగా ఆధారము అందించెను.

## అధ్యయనము 5

# విశ్రాంతి దినము

### పదము యొక్క అర్థము

"విశ్రాంతి దినము" అనే పదము ఆంగ్ల బైబిలులో హెబ్రీ పదమైన שַׁבָּת (*shabbath*), భాషాంతీకరణ చేయబడెను, దాని అర్థము "విరమణ."[1] దగ్గరి సంబంధం కలిగిన క్రియా పదము యొక్క నిర్వచనా అర్థము, "విశ్రాంతి దినము పాటించుట, పనుల నుండి విశ్రాంతి"[2] నిర్వచించబడును. ఒక ఆధారము ఆ క్రియను "నిద్రించుటకు . . . (శ్రమ నుండి) విడిచిపెట్టుటకు, నిలుపుటకు, వదిలివేయుటకు" అని అర్థముగా మరియు నామవాచక అర్థముగా "విరామము, విశ్రాంతి దినము, విశ్రాంతి యొక్క రోజు, పరిశుద్ధ ఏడవ దినము"[3]గా నిర్వచించబడును.[3]

### విశ్రాంతి దినమును పాత నిబంధన క్రింద యుంచుటకు కారణాలు

"విశ్రాంతి దినమును పరిశుద్ధముగా ఆచరించుటకు జ్ఞాపకముంచుకొనుము" అనేది పది ఆజ్ఞలలో ఒకటి (నిర్గమ. 20:8; ద్వితీ. 5:12 చూడుము). దానిని ఆచరణ కొరకు నాలుగు కారణాలు ఇవ్వబడెను:

(1) *సృష్టి.* నిర్గమ. 20:8-11లో, ఇశ్రాయేలీయులు విశ్రాంతి దినమును విశ్రమించు దినముగా పాటించమని చెప్పబడెను ఎందుకనగా దేవుడు లోకమును ఆరు రోజులలో సృష్టించిన తరువాత, ఏడవ దినమున విశ్రమించెను (31:17 చూడుము). దేవుడు ఆరు దినములు పనిచేసిన తరువాత విశ్రమించినట్లుగా, వారములో ఆరు దినములు పనిచేసిన తరువాత ఇశ్రాయేలీయులు విశ్రమింపవలెను.

(2) *నిబంధన.* నిర్గమ. 31:12లో, విశ్రాంతి దినమును పాటించవలసినదిగా ప్రజలు ఆజ్ఞాపించబడ్డారు ఎందుకనగా అది దేవునికి ఇశ్రాయేలునకు మధ్య నిబంధన చిహ్నము - నిజానికి, ఆ దినమును "వారి తరతరములకు ఒక నిత్య నిబంధనగా" జరుపుకొనవలెను మరియు "దేవునికి మరియు ఇశ్రాయేలీయులకును ఎల్లప్పుడును గురుతైయుండును" (31:16, 17)[4]. విశ్రాంతి దినము, వాస్తవానికి, ఒక నిబంధన గురుతుగా పనిచేయును: దాని ఆచరణ ఇశ్రాయేలీయుల చరిత్రలో ఉన్న ఇతర దేశాలనుండి ఇశ్రాయేలును, దేవుని ప్రజలను, వేరుచేసింది.

(3) *పరిగణన.* ద్వితీ. 5:15లో, మోషే ఇశ్రాయేలీయులను దేవుడు వారికి చేసినదానికి ఒక కారణముగా విశ్రాంతి దినమును ఆచరించుటకు పరిగణించవలెనని బతిమాలెను: "నీవు ఐగుప్తుదేశమందు దాసుడవైయున్నప్పుడు నీ దేవుడైన

యెహోవా బాహుబలముచేతను చాచిన చేతిచేతను నిన్ను అక్కడనుండి రప్పించెనని జ్ఞాపకము చేసికొనుము. అందుచేతను, విశ్రాంతిదినము ఆచరింపవలెనని నీ దేవుడైన యెహోవా నీకు ఆజ్ఞాపించెను." ఐగుప్తు బానిసత్వం నుండి ఇశ్రాయేలు జనాంగము దేవుని దయతో విమోచించబడినందుకు దేవునికి కృతజ్ఞతను తెలుపుటకు ఆజ్ఞను గైకొనుట ఒక కారణం అనే భావన సూచించబడింది.

(4) *కరుణ.* ద్వితీయోపదేశకాండములో నున్న వాక్య భగము కూడ విశ్రాంతి దినమును ఆచరించుటకు ఒక మానవతా కారణమును సూచిస్తుంది. ఇశ్రాయేలీయులు కేవలం విశ్రాంతి దినము ఆచరించుట కాదుగాని; వారు తమ ప్రజలు, జంతువులు విశ్రాంతి దినమును ఆచరించేలా చూడవలసి ఉంది. కాబట్టి ఆ ఇంటిలో సేవచేసేవారు విశ్రాంతి రోజును అనుభవిస్తారు:

> ఏడవ దినము నీ దేవుడైన యెహోవాకు విశ్రాంతి దినము. దానిలో నీవైనను నీ కుమారుడైనను నీ కుమార్తెయైనను నీ దాసుడైనను నీ దాసియైనను నీ యెద్దయినను నీ గాడిదయైనను నీ పశువులలో ఏదైనను నీ యిండ్లలోనున్న పరదేశియైనను ఏ పనియు చేయకూడదు. *ఎందుకంటే నీవలె నీ దాసుడును నీ దాసియును విశ్రమింపవలెను* (ద్వితీ. 5:14. ఉద్ఘాటన జతచేయబడెను).

## పాత నిబంధనలో విశ్రాంతి దినము యొక్క ప్రాధాన్యత

పాత నిబంధనలో విశ్రాంతి దినము యొక్క ప్రాముఖ్యత ఆ పదము ఉపయోగించబడిన సందర్భాలలో లేక ఆ ఆలోచనలో స్పష్టముగా కనబడుతుంది.

విశ్రాంతి దినము ఆచరణ యొక్క మొదటి ప్రస్తావన నిర్గమ. 16:4, 5, 22-30లో కనుగొనబడును, ఇశ్రాయేలీయులు విశ్రాంతి దినమున మన్నాను సేకరించకూడదని అక్కడ ఆజ్ఞాపించబడ్డారు. ఆది. 2:1-3 "దేవుడు విశ్రాంతి దినమును ఆశీర్వదించి పరిశుద్ధపరచెను" అని చెప్పును, గాని ఆ సమయములో విశ్రాంతి దినము ఆచరణ ప్రారంభించుటను సూచించలేదు. విశ్రాంతి దినము యొక్క ప్రస్తావన బహుశా ముందస్తు అన్వయ పదము - తరువాత జరుగుదానిని ముందుగా సూచించుట.[5] అబ్రాహాము దేవుని యొక్క ఆజ్ఞలను గైకొనెనని చెప్పబడెను (ఆది. 26:5), కాని ఆ వాక్యములో లేక మరియెక్కడ ఆ ఆజ్ఞలు విశ్రాంతి దినమును కలిగియున్నట్లు సూచన ఏమియు లేదు.

ఆజ్ఞ యొక్క ప్రత్యేకత అది నిర్గమకాండములో ఆరు సార్లు పునరావృతమైన వాస్తవం చేత ఉద్ఘాటించబడెను: మన్నాను సేకరించుటకు సంబంధించిన దానితో (16:4, 5, 22-30); పది ఆజ్ఞలలో నాలుగవదిగా (20:8-11); నిబంధన గ్రంథములో (23:12); మరియు పర్ణశాల కథనం కోవలో (31:12-17; 34:21; 35:1-3). లేవీకాండము 23:3 మరియు ద్వితీయోపదేశకాండము 5:12-15లో తప్ప మరెక్కడా పాత నిబంధన మొదటి ఐదు పుస్తకాలలో కనుగొనబడదు. నిజానికి, అది ఏమిటనగా, విశ్రాంతి దినము ఆచరించని పాపమునకు మరణము చేత శిక్షించబడాలి (31:15; 35:2; సంఖ్యా. 15:32-36).

ధర్మశాస్త్రము ఇవ్వబడిన తరువాత, దేవుని యొక్క ప్రవక్తలు మరియు

ఇశ్రాయేలు యొక్క నీతిగల నాయకులు విశ్రాంతి దినము అవసరత యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పేవారు. క్రీ.పూ. ఎనిమిదవ శతాబ్దములో, యెషయా విశ్రాంతి దినమును అనుసరించువాడు ధన్యుడు (యెష. 56:2) మరియు అలాంటి ప్రజలు దీవించబడుదురు (యెష. 58:13, 14). క్రీ.పూ. ఏడవ లేక ఆరవ శతాబ్దములో, సబ్బాతు దినాన్ని ఆచరించితే ఆశీర్వాదం, మీరితే నాశనమని వాగ్దానము చేస్తూ యిర్మీయా ప్రజలను సబ్బాతు దినమును అచరించాలని ఆజ్ఞాపించాడు (యిర్మీ. 17:19-27). క్రీ.పూ. ఆరవ శతాబ్దములో యెహెజ్కేలు ప్రజలను వారి చరిత్ర యంతటిలోను విశ్రాంతి దినమును అగౌరపరచినందుకు మరల మరల ఖండించెను (యెహె. 20). అంతేకాకుండా, అతడు రాబోయే దుర్భరపరిస్థితిని, ఆ భాగంలో, వారు విశ్రాంతి దినమును అగౌరపరచిన వాస్తవముపై నిందించెను (యెహె. 22:8, 15). క్రీ.పూ. ఐదవ శతాబ్దములో, దేవుడు యూదులపై మరియు యెరూషలేముపై ఆపదను తెచ్చెను. ఎందుకనగా ఇశ్రాయేలు యొక్క పితరులు విశ్రాంతి దినమును అగౌరపరిచిరి అని నెహెమ్యా చెప్పెను (నెహెమ్యా 13:17, 18). ఇంకా, అతని సంస్కరణలో భాగముగా, నెహెమ్యా విశ్రాంతి దిన నియమములు అమలుచేయుట అవసరమాయెను (నెహె. 13:15-22).

## విశ్రాంతి దినము ఎలా ఆచరించబడును

ఇశ్రాయేలీయుల చేత ఆచరించబడు విశ్రాంతి దినము వారము యొక్క ఏడవ దినము (ఆది. 2:1-3). మొదటిగా ఇది ఒక ఆరాధన దినము[6]గా కాకుండా ఒక విశ్రాంతి దినముగా[7] ఆచరించబడెను; నిర్గమకాండము 16:30, "కాబట్టి యేడవ దినమున ప్రజలు విశ్రమించిరి" అని చెప్పును. పాత నిబంధన మొదటి ఐదు పుస్తకాలలో కనుగొనబడిన విశ్రాంతి దిన విధులకు సంబంధించిన వాటిని ఒక రచయిత ఇలా గమనించాడు: "సాధారణ ఇశ్రాయేలీయునకు, ఏ మతపరమైన వేడుక ఆదేశించబడలేదు. ప్రధానంగా అది ఒక విశ్రమించు దినము. ప్రధాన ఆజ్ఞ లేక విశ్రాంతి దినము ఆచరించుట నిషేధించుటకు జతచేయబడినది ఏదనగా 'నీవు ఏ పనియు చేయకూడదు.'"[8]

విశ్రాంతి దినమునకు జతచేయబడిన ఆజ్ఞలు మరియు బైబిలు సంబంధ ఉదాహరణలు విశ్రాంతి దినమున నిషేధించబడిన కొన్ని రకముల క్రియలను సూచించును: మన్నాను సమకూర్చుకొనుట (నిర్గమ. 16); ఏదైనా పని (నిర్గమ. 20:10; 31:15; ద్వితీ. 5:14; యిర్మీ. 17:22, 24); దున్నుట మరియు కోయుట (నిర్గమ. 34:21); మీ యిండ్లలో ఎక్కడను అగ్ని రాజబెట్టకూడదు (నిర్గమ. 35:3); కట్టెలు ఏరుట (సంఖ్యా. 15:32-36); బరువును మోయకుడి లేక యెరూషలేము యొక్క పట్టణములోనికి ఏదైనా తీసికొని వచ్చుటకు (యిర్మీ. 17:21-27); "ద్రాక్షారసమునకు త్రొక్కుట . . . ఆహారధాన్యముల సంచులను తెచ్చుట మరియు వాటిని గాడిదలపై ఎక్కించి పట్టణములోనికి [తీసికొనివచ్చుట] . . . ఆహారమును [అమ్ముట]" మరియు ఆహారమును కొనుట (నెహెమ్యా 10:15-22). యెషయా విశ్రాంతి దినమునకు కావసిన వాటిని "ప్రతిష్ఠిత దినమున నీకిష్టమైన పనులు

చేయుట"తో విశ్రాంతి దినమును అణచుట"తో సమానంగా ఎంచి సంక్షిప్తపరిచాడు (యెష. 58:13). విశ్రాంతి దినము. అది దేవునికి అంకితము చేయుట వలన, అది ఒకరి యొక్క "ఇష్టమైన పనులను" బట్టి కాక ఆయన నిర్దేశించినట్లు గడపవలెను.

విశ్రాంతి దినము కేవలం ఇశ్రాయేలీయులకే విశ్రమించు ఒక దినము కాక వారి గృహములో నున్న ప్రతి వ్యక్తికి మరియు పశువుకు కూడ విశ్రాంతి. ఇశ్రాయేలీయులు "ఏ పనియు చేయకూడదు" అని చెప్పబడిన ఆజ్ఞ, కానీ దానికి "నీవైనను నీ కుమారుడైనను నీ కుమార్తెయైనను నీ దాసుడైనను నీ దాసియైనను నీ పశువైనను నీ యిండ్లలో నున్న పరదేశియైనను ఏ పనియు చేయకూడదు" అని జతచేయబడెను (20:10). నిర్గమ. 23:12 ఆరు దినములు నీ పనులు చేసి, నీ యెద్దును నీ గాడిదయు నీ దాసి కుమారుడును పరదేశియు విశ్రమించునట్లు ఏడవ దినమున ఊరక యుండవలెను అని జతచేసెను (ద్వితీ. 5:14 చూడుము).

విశ్రాంతి దినము ఒక విశ్రమించు దినము అని అర్ధము అనగా ఆ రోజు భరించుట కంటె ఆనందించుటకు, ఒక భారము కాదు గాని ఉల్లసించు ఒక సమయము (ద్వితీ. 5:14). యెషయా యూదా "యెహోవాకు ప్రతిష్ఠిత దినమనియు ఘనమైనదనియు" పిలవవలెనని చెప్పెను (యెష. 58:13; NRSV). అందువలన, హోషేయా పశ్చిమ రాజ్యమునకు నాశనము గూర్చి వ్రాసెను, "దాని ఉత్సవకాలములను పండుగలను అమావాస్యలను విశ్రాంతి దినములను నియామకకాలములను మాన్పింతును" (హోషేయ 2:11) - అవన్నియు ఉత్సవ వేడుకలుగా స్పష్టముగా ఆలోచించబడును. అదే విధముగా, యెరూషలేము నాశనము చేయబడినప్పుడు, యూదులు వారి పండుగలను ఆచరించలేరు లేక విశ్రాంతి దినమును పాటించలేరను వాస్తవము ఒక విషాదముగా భావించబడును (విలాప. 2:6).

విశ్రాంతి దినమును పాటించుట (లేక ధర్మశాస్త్రము యొక్క ఏదైనా కర్మ అవసరతను పాటించుట) న్యాయపరంగా - సరియైన వైఖరి లేకుండా మరియు దేవుని కొరకు జీవించిన ఒక జీవితమునకు వేరుగా - దానికదే దేవుని సంతోషపెట్టుటకు చాలదని కూడ ప్రవక్తలు సూచించిరి. ఆమోసు విశ్రాంతి దినము ముగింపు చూచుటకు ఎదురుచూచిన వారిని గూర్చి మాటలాడి మరియు ఖండించెను తద్వారా వారు ప్రజలను మోసగించుటను కొనసాగించిరి (ఆమోసు 8:5). యెషయా ధర్మశాస్త్ర విధులను ఏ నమ్మదగని షరతులలోనైనా పాటించును గాని "భారీ విషయాలను" (యెష. 1:10-17) నిర్లక్ష్యము చేయుటను (యేసు తరువాత పిలచునది) ఖండించెను. ఇతర విషయాలతోపాటు, దేవుడు చెప్పాడని అతడు నివేదించాడు,

> నా సన్నిధిని కనబడవలెనని మీరు వచ్చుచున్నారే నా ఆవరణములను త్రొక్కుటకు మిమ్మును రమ్మన్న వాడెవడు? మీ నైవేద్యము వ్యర్థము అది నాకు అసహ్యము పుట్టించు ధూపార్పణము దాని నికను తేకుడి అమావాస్యయు విశ్రాంతిదినమును సమాజకూట ప్రకటనమును జరుగుచున్నవి పాపుల గుంపుకూడిన ఉత్సవ సమాజమును నే నోర్చజాలను. మీ అమావాస్య ఉత్సవములు నియామక కాలములును నాకు హేయములు అవి నాకు బాధాకరములు వాటిని సహింపలేక విసికియున్నాను మీరు మీ చేతులు చాపునప్పుడు మిమ్మును చూడక నా

కన్నులు కప్పుకొందును మీరు బహుగా ప్రార్థన చేసినను నేను వినను మీ చేతులు రక్తముతో నిండియున్నవి (యెష. 1:12-15).

విశ్రాంతి దినముపై ఆధారపడు ఆజ్ఞ ఇశ్రాయేలీయులు ఏడవ సంవత్సరము, విశ్రాంతి దినము లేక విశ్రాంతి దిన సంవత్సరమున విశ్రమించుటకు దేశమును అనుమతించుట అవసరమని విస్తరించబడెను (నిర్గమ. 23:10, 11; లేవీయ. 25:1-7). ఏడు-సంవత్సర కాలాల సమయం, విశ్రాంతి సంవత్సరంతో ముగించబడి, అప్పుడు "విశ్రాంతి సంవత్సర కాలములు" అని పిలువబడును (లేవీయ. 25:8) మరియు, యాభైయవ సంవత్సరము సునాద సంవత్సరముగా నిర్వచించ బడుచుండెను (లేవీయ. 25:8-34).

## విశ్రాంతి దినమునకు సంబంధించి తరువాత పరిమాణాలు

ఇశ్రాయేలు యొక్క చరిత్రలో ఒక సమయము వద్ద, విశ్రాంతి దినమున ఆరాధనకు సమకూడు అలవాటు ఏర్పడింది. ఆ అలవాటు క్రొత్త నిబంధన సమయములలో స్పష్టము, ఎందుకనగా లూకా యేసు తన వాడుక చొప్పున విశ్రాంతి దినమందు సమాజప్రత్యక్ష గుడారములోనికి వెళ్లెను అని వ్రాసెను (లూకా 4:16); క్రొత్త నిబంధన సువార్తీకులు విశ్రాంతి దినమున సమాజప్రత్యక్ష గుడారములో కూడుకొనిన యూదులకు మారిన ప్రజల సమూహమునకు బోధించెను (అపొ. 13:14, 15).

విశ్రాంతి దినమును పరిశుద్ధముగా యుంచుటకు అవసరమైన వాటి వివరణ పాత నిబంధనలో చరిత్ర యొక్క కాలముగా మరింత ఎక్కువగా చూపబడినది ఒక ముగింపునకు వచ్చెను. నెహెమ్యా, ఇశ్రాయేలు - తరువాత కాలము నాయకులలో ఒకడు, విశ్రాంతి దినము యొక్క ప్రాముఖ్యతను వర్ణించెను.[10] సాధ్యముగా విశ్రాంతి దినము కొరకు గొప్ప పట్టింపు తరువాత కాలం మరియు నిబంధన మధ్య నున్న యూదుల చేత ప్రదర్శింపబడివారు అప్పుడు ఒక విరోధమైన లోకములో అన్యులచే చుట్టబడి మరియు ఒక ప్రజగా వారి గుర్తింపును కలిగియుండుటకు విశ్రాంతి దినమును ఆచరించుట అవసరమనే వాస్తవముచే పుట్టెను.

విశ్రాంతి దినము కొరకు యూదుల యొక్క గొప్ప ఆందోళన వారు అందించిన వ్రాతలు నుండి వారి చరిత్రలో స్పష్టముగా నుండెను. "The Mishnah tractate Shabbath 7.2 ముప్పై - తొమ్మిది పనుల విభాగాలను జాబితా చేసెను, విశ్రాంతి దినమున ఆచరించకూడనవి, లేఖనముల నుండి నిర్ణయానికి వచ్చారు."[11] విశ్రాంతి దిన ఆజ్ఞపై బోధకుల విపులీకరణ యొక్క ఉద్దేశములు మంచివి; తరచుగా చెప్పబడినట్లు ధర్మశాస్త్రము చుట్టూ "ఒక కంచె నిర్మించుము" అని వారు అనుకొనిరి. కంచె అనే ఆలోచన ఒకవేళ యూదులు ఆ ఆచారాలను పాటిస్తే - ఒకవేళ వారు ఆ కంచెపైకి ఎక్కకపోతే ఏదైతే ధర్మశాస్త్రము చుట్టు నిలబడునో - అప్పుడు వారు ధర్మశాస్త్రమును హద్దుమీరరు. విశ్రాంతి దినమును ఆరోజు పని చేయక పోవుట ద్వారా పరిశుద్ధముగా యుంచుటకు అవసరమైన సందర్భములో, ఆ ఆజ్ఞ వారికి చాలా అస్పష్టమైనది. "పనిచేయుట" అనగా అర్థమేమిటి? ఏది "పని" మరియు ఏది కాదు?

"పని" అనగా ఏమిటి అనే దానిని స్పష్టపరచుటకు, వారుఅన్ని రకముల ప్రత్యేక విధులు, లేక సంప్రదాయాలు కనిపెట్టారు వాటిని వారు తమ దేశస్థులపై విధించారు.[12]

ఉదాహరణకు, అతని ప్రయాణము "పని" అని పిలవబడితే ఒకడు ఎంత దూరము నడవగలడు? ఎలాగో బోధకులు ఒకవేళ ఒక యూదుడు ఒక మైలు యొక్క మూడువంతులు కన్నా ఎక్కువ నడవకపోతే, అతడు పనిచేయలేదు; అందువలన అతడు విశ్రాంతి దినమును హద్దుమీరలేదు. పర్యవసానంగా, ఒక "విశ్రాంతి దిన ప్రయాణము" (అపొ. 1:12) ఒక మైలుకు ముప్పావు వంతుగా నిర్వచించబడెను. అయితే, ధర్మశాస్త్రము ఎక్కడా ఒక "ఒక విశ్రాంతి దినము యొక్క ప్రయాణము"ను దానికదే నిర్వచించలేదు. దైవ ప్రేరేపితం కాని యూదీయ ఉపాధ్యాయులు ఆ నిర్ణయాన్ని చేశారు.

యూదులు ఏది "పని" లేదా వారి చర్చోపచర్చల ఫలితాలను రాతపూర్వక రచనతో కూడిన దానిని నిర్ణయించడానికి ప్రయత్నించడం తప్పేమీ లేదు. ఒకవేళ ఎవరైనా ఆ సంప్రదాయాలను పాటిస్తే, నిజానికి, సంప్రదాయాలను కాపాడుటకు పేర్కొనబడిన ఆజ్ఞలను అతడు హద్దు మీరక పోవచ్చును.

## యేసు మరియు విశ్రాంతి దినము

యూదుల ఆచారములు పాపమని యేసు బోధించెను, ఎందుకనగా సంప్రదాయాలను పాటించుటలో, "[వారి]ఆచారము కొరకు" దేవుని ధర్మశాస్త్రమును వారు అతిక్రమించెను (మత్త. 15:3). అందువలన, ఆయన "మనుష్యులు కల్పించిన పద్ధతులు దైవోపదేశములని బోధించుచు దేవుని వ్యర్థముగా ఆరాధించుచున్నారు" అని చెప్పెను (మత్త. 15:9).

సువార్తలలో చెప్పబడిన కథ నుండి. విశ్రాంతి దినముపై యేసు యొక్క వైఖరి యూదా నాయకుల నుండి గుర్తించదగినట్లుగా వేరుచేయబడెను. ఆయన విశ్రాంతి దినమును పాటించెను, మోషే ధర్మశాస్త్రము క్రింద ఉన్న ఇతర ఆజ్ఞల వలె ఆయన జీవించెను - ఉదాహరణకు, ఆయన పండుగ దినములయందు ఆరాధించుటకు యెరూషలేమునకు ఎక్కి వెళ్లెను.[13]

అదే సమయములో, సబ్బాత్ చుట్టూ పెరిగిన సంప్రదాయాలను పాటించుట అనివార్యమని యేసు స్పష్టంగా భావించలేదు, అతను ఇతర సంప్రదాయాలను కొనసాగించటానికి ఎలాగు బాధ్యతను వహించలేదో అలాగే వీటిని కూడ భావించాడు. పర్యవసానంగా, విశ్రాంతి దినమును అతిక్రమించెనని ఆయన నిందించబడెను (మార్కు 2:24 చూడుము). అయితే, ఆ ఆరోపణ, మోషే యొక్క ధర్మశాస్త్రము నిజానికి ఏమి బోధించెనో దానిపై గాని యూదుల యొక్క ఆచారములపై గాని ఆధారపడలేదు.[14] యేసు ఆ ఆరోపణలకు అనేక విధములుగా స్పందించెను: (1) యాజకులు తప్ప ఎవరు తినకూడని సముఖపు రొట్టెలను తినిన దావీదు ఉదాహరణ పేర్కొంటూ (మత్తయి 12:3, 4; మార్కు 2:25, 26)[15] (2) "విశ్రాంతిదినము మనుష్యుల కొరకే నియమింపబడెను గాని మనుష్యులు విశ్రాంతి దినము కొరకు నియమింపబడలేదు" అని చెప్పుచు (మార్కు 2:27); (3) "మనుష్య కుమారుడు విశ్రాంతిదినమునకు

ప్రభువైయున్నాడని" చెప్పుట చేత (మార్కు 2:28; మత్తయి 12:6-8 చూడుము); (4) యాజకులు విశ్రాంతిదినమున దేవాలయములో వారి కార్యములను జరిగించుచు "విశ్రాంతిదినమును ఉల్లంఘించియు" "నిర్దోషులై" యున్నారను ఉదాహరణ పేర్కొంటూ (మత్తయి 12:5).

## విశ్రాంతి దినము మరియు సంఘము

ఆది సంఘములో, విశ్రాంతి దినమున లేక ఏడవ దినమున సమాజములు క్రైస్తవ ఆరాధనకు కూడుకొనినట్లు నివేదికలు లేవు.[16] బదులుగా, క్రైస్తవులు పాటించునది వారమునకు మొదటి దినము (అపొ. 20:7; 1 కొరింథీ. 16:1, 2), క్రీస్తు యొక్క పునరుత్థాన దినము, ఏదైతే ప్రభువు యొక దినము"గా తెలియపరచబడెనో ఆ దినము (ప్రకటన 1:10). క్రైస్తవులు ఆరాధనా సమావేశాల కోసం వారంలోని మొదటి రోజున సమావేశమయ్యారు అనే తొలి సంఘు చరిత్రను సంఘు పితురుల రచనలచే ధ్రువీకరించబడింది. ఆరాధించుటకు కూడుకొను అవసరత మరియు ప్రభువు బల్ల పాటించుట తప్ప ప్రభువు దినము పాటించుటకు క్రొత్త నిబంధనలో ఏ నియమములు ఇవ్వబడలేదు. ఖచ్చితముగా, ప్రభువు దినమున విశ్రమించాలి అనే క్రొత్త నిబంధన ఆజ్ఞ ఏమియు లేదు; మరియు, ఆ దృష్టికోణము నుండి, వారము యొక్క మొదటి దినము (ఆదివారము, లేక ప్రభువు దినము). వారము యొక్క ఏడవ దినమైన, యూదు విశ్రాంతి దినము క్రైస్తవుల ప్రభువు దినమునకు సమానము కానేరదు.

క్రొత్త నిబంధనలో "విశ్రాంతి దినము" (లేక ఒక దగ్గరగా సమానమైనది) అనే పదము ఒకే ఒకసారి క్రైస్తవులకు సంబంధించి హెబ్రీ. 4:9-11లో వాడబడెను:

> కాబట్టి దేవుని ప్రజలకు విశ్రాంతి నిలిచియున్నది. ఎందుకనగా దేవుడు తన కార్యములను ముగించి విశ్రమించిన ప్రకారము, ఆయనయొక్క విశ్రాంతిలో ప్రవేశించినవాడు కూడ తన కార్యములను ముగించి విశ్రమించును. కాబట్టి అవిధేయతవలన వారు పడిపోయినట్లుగా మనలో ఎవడును పడిపోకుండా ఆ విశ్రాంతిలో ప్రవేశించుటకు జాగ్రత్తపడుదము.

ఈ వాక్య భాగములో, క్రైస్తవుని యొక్క "విశ్రాంతి" పరలోకము; మరియు క్రైస్తవుడు దానిలో ప్రవేశించుటకు "పోరాడాలి."

## ఈరోజు విశ్రాంతి దినమును గైకొనుట

నేడు ఈ ప్రశ్నన సబ్బాత్ గురించి ప్రధాన విషయమైయున్నది: క్రైస్తవులు ఏడవ దినమును పాటించాలా? సమాధానము తప్పక ప్రతికూలమని మూడు వాస్తవములు సూచించును: (1) విశ్రాంతి దినము ఆజ్ఞ ఇశ్రాయేలునకు దేవునికి మధ్య ఒక నిబంధన గురుతుగా ఇశ్రాయేలీయులకు ఇవ్వబడెను - కాని అన్యులకు లేక పెద్ద లోకమంతటికి కాదు. (2) విశ్రాంతి దినము ధర్మశాస్త్రము యొక్క భాగము, మరియు ఆ ధర్మశాస్త్రము తీసివేయబడెను (రోమా. 7:1, 2; గలతీ. 3:24, 25; ఎఫెసీ 2:15). (3) సబ్బాత్ దినాన ఆరాధన కోసం కలుసుకునే బాధ్యతను ఆదిమ సంఘము

భావించిందన్న సూచనలు లేవు. అందువలన, వ్యక్తిగత క్రైస్తవులు లేక స్థానిక సంఘాలు విశ్రాంతి దినమును పాటించుట అవసరము లేదని ముగించుట అర్థవంతముగా కనబడును.[17]

---

సూచనలు

[1]Robert Young, *Analytical Concordance to the Bible* (Grand Rapids, Mich.: Eerdmans, n.d), 828. క్రొత్త నిబంధనలో "విశ్రాంతిదినమునకు" అనువదించబడిన గ్రీకు పదముs σάββατον (*sabbaton*), ఇది హెబ్రీ నుండి కూడ భాషాంతీకరణ చేయబడెను. [2]*Wilson's Old Testament Word Studies* (McLean, Va.: MacDonald Publishing Co., n.d.), 364. [3]Spiros Zodhaites, Notes on *Shabath* and *Shabbath* in *The Hebrew-Greek Key Study Bible*, ed. Spiros Zodhiates (Grand Rapids, Mich.: Baker Book House, 1984), 1642. [4]Paul A. Barker "నోవహు నిబంధనకు ఇంద్ర ధనుస్సు మరియు అబ్రాహాము నిబంధనకు సున్నతి ఎలాగురుతో విశ్రాంతి దినము మోషే నిబంధనకు గురుతు" అని చెప్పెను. (Paul A. Barker, "Sabbath, Sabbatical Year, Jubilee," in *Dictionary of the Old Tesament-Pentateuch*, ed. T. Desmond Alexander and David W. Baker [Downers Grove, Ill.: InterVarsity Press, 2003], 698.) [5]మరియొక మాటలలో, ఆదికాండము యొక్క రచయిత, మోషే ధర్మశాస్త్రము ఇవ్వబడిన తరువాత వ్రాయబడినది మరియువిశ్రాంతి దినము ఆచరించుచుండగా, ఆయన పాఠకులకు వారు ఇప్పుడు విశ్రాంతి దినమును ఎందుకు గైకొనుచున్నారో చెప్పును: దేవుడు ఆ దినమును మోషే యొక్క సమయములో ఆశీర్వదించి మరియు పరిశుద్ధపరచెను ఎందుకనగా ఆయన ఆరంభములో ఏడవ దినమున విశ్రమించెను. [6]పండుగ దినములు తరచుగా విశ్రాంతి దినమునకు అనుసంధానమై యుండును (లేవీయ. 16:31; 23:15 చూడుము). ఆ సందర్భాలలో విశ్రాంతి దినము ఒక ఆరాధన దినముగా మారెను; ఎందుకనగాప్రజలు అర్పణ అర్పించుటకు మరియు ఆరాధించుటకు సమకూడి కలిసికొనెను. [7]విశ్రాంతి దినము సాధారణముగా, "కేవలం శ్రమ నుండి సంయమనం పాటించుటకు ఆచరించబడెను." (Francis Brown, S. R. Driver, and Charles A. Briggs, *The Brown-Driver-Briggs Hebrew and English Lexicon* [Boston: Houghton, Mifflin and Co., 1906; reprint, Peabody, Mass.: Hendrickson Publishers, 1997], 992). [8]Barker, 698. ఈ నియమమునకు ఒక సాధ్యమైన మినహాయింపు లేవీకాండము 23:3 ఏదైతే విశ్రాంతి దినమును ఒక "పరిశుద్ధ సంఘపు దినము"గా మాటలాడును. "సంఘపు దినము" (NASB) సాధారణముగా ఒక సమాజమును సూచించును, ఈ ప్రకరణ ప్రతి విశ్రాంతి దినమున ఒక కూడికకు పిలచునట్లుగా కనబడవచ్చును. అయితే, మరెక్కడా ఇవ్వబడిన ఆధారము కనుగొనబడలేదు, ఈ వచనములో ఈ పదము వేరే ఏదో దానిని పేర్కొనును. [9]ఉదాహరణకు, ఉపవాసముపై యెషయా యొక్కచర్చ చూడుము (యెష. 58). [10]యేసును ఎదుర్కొనిన యూదా నాయకుల చేత ప్రదర్శించబడిన విశ్రాంతి దినము కొరకు గొప్ప ఆందోళన గమనించుము.

[11]Everett Ferguson, *Backgrounds of Early Christianity*, 2d ed. (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1993), 522. [12]Stephen Westerholm, "Sabbath," in *Dictionary of Jesus and the Gospels*, ed. Joel B. Green and Scot McKnight చూడుము (Downers Grove, Ill.: InterVarsity Press, 1992), 716. [13]ఒకవేళ యేసు ధర్మశాస్త్రము యొక్క ఆజ్ఞలను పాటించకపోతే, ఏదైతే ఆయన మరణము వరకు తీసివేయబడదు, అప్పుడు ఆయన పాపము చేసియుండాలి; కాని క్రొత్త నిబంధన ఆయన

ఎన్నడు పాపము చేయలేదని స్పష్టముగా ప్రకటించును (హెబ్రీ. 4:15). మత్తయి 12:7 లో, విశ్రాంతి దినమును అతిక్రమించెనని నిందించబడిన తరువాత, ఆయన ఆ విషయమునకు తననుతాను "నిర్దోషిగా" ప్రత్యేకముగా సూచించుకొనుచుండెను. [14]క్రీస్తు యొక్క శత్రువులు ఆయన శిష్యులు ఏమిచేసెనో, పంటచేలలోబడి వెళ్లుచుండగా, శిష్యులు వెన్నులు త్రుంచుచు నుండిరి, అది "విశ్రాంతి దినమున న్యాయమైనదికాదు" అని చెప్పెను (మార్కు 2:24). అయితే, ఒకరు పాత నిబంధన ఆది నుండి అంతము వరకు ఒకరు వెదకవచ్చును వారి క్రియలు నిషేధమని కనుగొనలేదు. శిష్యులు, దేవుని ధర్మశాస్త్రమును కాదుగాని, బోధకుల ఆచారాలను అతిక్రమించెను. [15]యేసు దావీదు యొక్క ఉదాహరణ ఉపయోగించుట దావీదు యొక్క క్రియలు యేసు చేత ఆమోదించబడినవని నిరూపించవు. మరి ఎక్కువగా, యేసు ఒక *ad hominem*వాదనను ఉపయోగించుచుండెను. ఆయన శత్రువులు దావీదు యొక్క ప్రవర్తనను ఆమోదించుటవలన (దేవుడు దానిని ఆమోదించిన లేక ఆమోదించకపోయిన), అప్పుడు వారు ఎందుకు శిష్యులు హానికరము కాని క్రియయైన విశ్రాంతి దినమున వెన్నులు త్రుంచుటను అంగీకరించలేకపోయెను? [16]క్రైస్తవ సువార్తీకులు యూదు సమాజప్రత్యక్ష గుడారములలోనికి విశ్రాంతి దినమున బోధించుటకు వెళ్లెను, కాని వారి క్రియలు సంఘము విశ్రాంతి దినమున ఆరాధనకు కూడుకొనవలెనను ప్రతిపాదనకు ఒక చెల్లుబాటయ్యే వాదనను అందించలేకపోయెను. [17]ఒక వ్యక్తిగత క్రైస్తవుడు దానిని నిర్ణయించవచ్చును, ఎందుకనగా విశ్రాంతి దినము "మనుష్యులకొరకు చేయబడెను" మరియు మానవుడు వారమునకు ఒక్క దినము విశ్రమించాలి, అతడు ప్రతి విశ్రాంతి దినమున, ప్రతి శనివారం విశ్రమించబోవును అని దేవుడు భావించినట్లు కనబడును. ఏడవ దినమున విశ్రమించుట ఒకరు క్రైస్తవులందరిపై ఒక ఆచరణకు కట్టుబడి చేయనంత వరకు ఏ క్రొత్త నిబంధన అవసరతను అతిక్రమించదు.